# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

సోమవారం, సెప్టెంబర్ 25, 2023 పేజీలు :




## కాంగ్రెస్ హయాంలో

# పేదలకు అన్యాయమే

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**ఆత్మకూరు/దామెర, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** కాంగ్రెస్ హయాంలో పేదలకు తీవ్ర అన్యాయం జరిగిందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జిఎస్ఆర్ గార్డెన్స్ లో ఆత్మకూరు మండలం దామెర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 428 మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు వారు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పేదవారి సొంతింటి కళ నెరవేర్చేందుకే సంకల్పించి సిఎం కేసీఆర్ గ్రహాలక్ష్మి ప్రత్యేకం ప్రవేశపెట్టారు. గతంలో మన నియోజకవర్గంలో ప్రభుత్వం అందించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కూడా నిర్మించుకున్నాము. అవినీతికి తావివ్వకుండా పారదర్శకంగా గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారుల ఎంపిక చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులను అభినందిస్తున్నాను. గృహలక్ష్మి పథకంపై ప్రతిపక్షాలు ఎన్నో అసత్యపు ప్రచారాలు చేస్తున్నారు వారి మాటలు ప్రజలు నమ్మవద్దు. అరుహులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం వర్తింప చేస్తాం, గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ, బ్ధిదారులకు మూడు దపాలలో మూడు లక్షలు నేరుగా బ్యాంకు ఖాతాకు జమచేయడం జరుగుతుంది. నేడు కేసీఆర్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా పారదర్శకంగా ప్రజలకు నేరుగా లబ్ధిదారులకు చేరవెస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది. ప్రజలు గమనించాలి పది సంవత్సరాల క్రితం తెలంగాణ ఎట్లా ఉండే, ఎంత గొసపడ్డాం, ఇప్పుడు తెలంగాణాలో కేసీఆర్ కృషితో ఎలా ఉందో ఆలోచించాలి. తెలంగాణ ఏర్పడితే ఎడారి అవుతుందని ఆంధ్రపాలకు అన్నారు. నేడు కేసీఆర్ తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపారు. నేడు బిఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు తెలంగాణకు ఏమిచేశారో ప్రజలకు చెప్పాలి లేకుంటే వారికి ప్రజల చేతుల్లో గుణపాఠం తప్పదు. వ్యవసాయం దండగ అని గత ఆంధ్రా పాలకులంటే వ్యవసాయం ఒక పండగలా నిర్వహించేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది. గత ప్రభుత్వాలు ఏండ్లకేండ్లు అధికారంలో ఉండి ప్రజలను, రైతులను పట్టించుకున్న దాఖలాలు లేవు. వ్యవసాయానికి 3 గంటల కరెంటు చాలని కాంగ్రెసోళ్ల అవగాహన లేని మాటలు, బావుల కాడ మీటర్లు పెట్టాలని బిజెపి వాళ్ళ అంటున్న వారి తీరుతో తెలుస్తుంది రైతులపై వారికున్న కపట ప్రేమ. తెలంగాణలో మాయమాటల కాంగ్రెస్, తెలంగాణ ద్రోహిగా నిలిచిన బిజెపి పార్టీల అడ్రస్ గల్లంతు అవ్వడం ఖాయం. ప్రజల గుండెల్లో ఉన్న కేసీఆర్ ని ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసిన ఏమిచేయలేరని, మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబందు కన్వీనర్లు, లబ్ధిదారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాలకు చేయూత





**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** కేసీఆర్ సర్కారు అన్ని వర్గాలకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. నియోజకవర్గంలోని 40 వ డివిజన్ లో ఉర్సు చెరువు వద్దనున్న దోబీ ఘాట్ ను సందర్శించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అనంతరం ఉర్సు చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టి చెరువులో చేప పిల్లలను వదిలారు. చెరువు సమీపంలో గంగమ్మ తల్లి దేవాలయానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సబ్బండ వర్గాలను కడుపులో పెట్టుకుని కాపాడుకునే సర్కారు కేసీఆర్ సర్కారు అని ఎమ్మెల్యే అన్నారు. కేసీఆర్ నాయకత్వాన యావత్తు రాష్ట్ర ప్రజలు చాలా సంతృప్తిగా ఉన్నారని ఇది ప్రజాప్రభుత్వమన్నారు. 40 వ డివిజన్ లో చేప పిల్లల పంపిణీ చేపట్టి గంగమ్మ తల్లి దేవాలయానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. అభివృద్ధి సంక్షేమంలో ముందున్నామని నియోజకవర్గ ప్రజలను అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మరుపల్ల రవి, డివిజన్ అధ్యక్షులు పూజారి విజయ్, డివిజన్ ముఖ్య నాయకులు, గంగపుత్ర, బెస్త నాయకులు హాజరయ్యారు

## విద్యార్థులను రేపటి పౌరులుగా

# తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది



**హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** తెలంగాణా ఆల్ ప్రైవేటు టీచర్స్ అసోషియేషన్ (టిఏపిటిఏ) ఆధ్వర్యంలో బెస్ట్ టీచర్స్ అవార్డ్ కార్యక్రమం ప్రెస్ క్లబ్ బాలసముద్రం, హన్మకొండలో ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణా ఆల్ ప్రైవేటు టీచర్స్ అసోషియేషన్ (టిఏపిటిఏ) ఫౌండేషన్, రాష్ట్ర అద్యక్షుడు చందర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హజారైనారు. ఈ సందర్భంగా బెస్ట్ టీచర్స్ గా ఎంపికయిన ఉపాధ్యాయులకు ప్రశంశా పత్రాలను అందచేసారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారు. శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే.. గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు. ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు. అందుకే పెద్దలు మాతృదేవో భవ.. పితృదేవో భవ.. ఆచార్య దేవోభవ అన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో గురువు పాత్ర చాల ముఖ్యమయినది. పిల్లలకు ఏది తప్పో ఏది ఒప్పో చెప్పి బుద్ధిమంతులుగా మార్చే వ్యక్తులు టీచర్లు. పాటశాలలోని ప్రతి విద్యార్థినిని రేపటి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుంది. ఉపాద్యాయ వృత్తిలో రాణించడం అంత తెలికైయిన విషయం కాదు. విద్యార్థుల్లో భయాలను పోగొట్టి, ఆత్మవిశ్వాసాన్ని నింపి సమాజంలో నిలబెట్టాలి. జ్ఞానాన్నే కాదు విలువలను ధైర్యాన్ని ఆత్మస్థైర్యాన్ని వారికి అందించాలి. అదే సమయంలో విద్యార్థులకు క్రమశిక్షణను అలవాటు చేయాలి. అంతటి బాధ్యతను భుజాలపై మోసే గురువులు అంటే సమాజంలో ప్రత్యేక గౌరవం ఉంటుంది. ఇంతటి విద్యను అందించే గురువులను ఎంత ప్రశంశించిన తక్కువే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, ఐఎన్టియుసి హన్మకొండ జిల్లా అద్యక్షుడు కూర వెంకట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ తిరునహరి శేషు, చదలవాడ మల్లికార్జున్ రావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ జి. వెంకటనారాయణ, ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్, మాజీ సర్పంచ్ ఎం. రమేష్, లీగల్ అడ్వైసర్ ఎం. రాజేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మకుంటలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**హనుమకొంగ టౌన్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** పోచమ్మకుంట లో నెలకొన్న గణేష్ మండపంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు పొట్లశ్రీ రాము ఆధ్యవర్యంలో ఘనంగా జరుగుచున్నాయి. ఆదివారం జరిగిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో 54 వ డివిజన్ కార్పొరేటర్ గుంటి రజిత దంపతులను పొట్లశ్రీ రాము ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు చల్లూరి కామేష్, అఖిల్, లక్ష్మణ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మహా అన్నదాన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వరంగల్ 41వ డివిజన్ విశ్వనాథ కాలనిలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమానికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఫ్రెండ్స్ యూత్ వారు ఏర్పాటు చేసిన గణనాధుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ గణపయ్య ఆశీస్సులతో రాష్ట్ర నియోజకవర్గ ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. గణపయ్య ఆశీస్సులతో ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ నాయకత్వన బ్రహ్మాండమైన అభివృద్ధి చేస్తున్నామని అందరం ఒక్కటిగా ఉండి నియోజకవర్గాన్ని మరింత ముందుకు తీసుకొనిపోదామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, ముఖ్య నాయకులు, ప్రముఖులు హాజరయ్యారు



## యువతకు చక్కని ఆత్మీయ వాక్యం అందించిన సిస్టర్ షారోన్ షకీనా గ్లోరీ కాలేబ్



**శ్రీనగర్ కాలనీ, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** బెరాకా యూత్ మీటింగ్ లో ఆదివారం సిస్టర్ షారోన్ షకీనా గ్లోరీ కాలేబ్ యువతకు చక్కని ఆత్మీయ ఆహారం (వాక్యం) అందించారు.

## శక్తివంతమైన వాక్యాన్ని అందించిన డాక్టర్ జాన్ వెస్లీ









**శ్రీనగర్ కాలనీ, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** టెక్సాస్ డల్లాస్ లోని గ్రేస్ జనరేషన్ చర్చిలో అద్భుతమైన దేవుని కదలిక జరిగింది. దేవుని మనిషి దైవజనులు డాక్టర్ జాన్ వెస్లీ శక్తివంతమైన వాక్యాన్ని (పదాన్ని) అందించారు. అటువంటి ఆశీర్వాద సమావేశాన్ని హోస్ట్ చేసినందుకు రెవరెండ్ జోసెఫ్ గెడ్డం అతని బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గోస్పెల్ వర్క్ ఇంటర్నేషనల్ క్రిస్టియన్ లీగ్ కోసం మీ ప్రార్థనలు, మద్దతు కోసం మీ అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## అన్నారం చెక్ డ్యామ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరూరి





**పర్వతగిరి, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** అన్నారం యాకూబ్ షా వలి దర్గాలో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి 6 కోట్ల రూపాయలతో అన్నారం చెక్ డ్యామ్ ని ప్రారంభించి 20 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ పంచాయితి భవనాన్ని ప్రారంభించారు.

## పిన్నవారి వీధిలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్





**వరంగల్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వరంగల్ పిన్నవారి వీధిలో కార్పొరేటర్ గందే కల్పన నవీన్ ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ యూనిట్ వారు ప్రతి సంవత్సరం వినూత్నంగా గణనాధుని వేడుకలు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూనిట్ వారి ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాధునికి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎమ్మెల్యే నరేందర్ వాణి దంపతులు. అక్కడే బారి సెట్టింగులతో ఏర్పాటు చేసిన రామ మందిరం, కేదర్‌నాథ్ ఆలయం, తెలంగాణ సచివాలయం, ఇస్రో రాకెట్, విక్రమ్ ల్యాండర్, వివిధ రకాల సింహాసనాలు ఎంతో ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా వాటన్నింటిని ఎమ్మెల్యే దంపతులు తిలకించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ నవీన్ తో పాటు కార్పొరేటర్లు పల్లం పద్మ రవి, ఆకుతోట తేజస్వి శిరీష్, మహమ్మద్ పుర్ఖాన్, జెడ్ఆర్సిసి మెంబర్ చింతాకుల సునీల్, ఆర్టీఏ మెంబర్ గోరంట్ల మనోహర్, కుడా డైరెక్టర్ మోడెం ప్రవీణ్, ముఖ్యనాయకులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.



## గణనాథునికి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ కాశీబుగ్గ, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కాశీబుగ్గ వర్తక సంఘం వారు ఖాశిబుగ్గ జంక్షన్ లో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహం వద్ద వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేందర్, ఓని భాస్కర్, మహ్మద్ పూర్ఖాన్, ఆర్టీఏ మెంబర్ గోరంట్ల మనోహర్, మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి, వర్తక సంఘం అధ్యక్షులు గుండేటి కృష్ణమూర్తి, బాంబుల కుమార్, ఒరుగంటి కొమురయ్య, నాగరాజు, శ్రీరాములు, గొనె జగదీశ్వర్, వర్తక సంఘం కమిటీ పెద్దలు, లక్ష్మి గణపతి పరపతి సంఘం సభ్యులు, ముఖ్య నాయకులు హాజరయ్యారు

## కేసీఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి

**- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** తెలంగాణ అభివృద్ధి కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాధ్యమని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 27 వ డివిజన్ లో 3 కోట్ల నిధులతో జరగనున్న సీసీ రోడ్లు, డ్రైనేజ్, ఇతర అభివృద్ధి పనులకు పోస్టాఫీసు జంక్షన్ వద్ద ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వన తెలంగాణ కనీవినీ ఎరుగని అభివృద్ధి జరుగుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ కు వరంగల్ తూర్పు నియోజకవర్గం పట్ల ఎనలేని ప్రేమ ఉందని అందుకే ఎప్పుడూ అడిగిన కాదనకుండా నిధులు కేటాయిస్తున్నారన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందు ఉంచుతామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్ఆర్సిసి మెంబెర్ చింతాకుల సునీల్, డివిజన్ అధ్యక్షులు పోలేపాక యాకుబ్, డివిజన్ పెద్దలు, ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొన్నారు

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన ఆర్డీఓ



**వాజేడు, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** భద్రాచలం నియోజకవర్గం పరిధిలోగల వాజేడు మండలం లో ఎన్నికల పోలింగ్ బూతులను భద్రాచలం ఆర్డీఓ మంగీలాల్ ఆదివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్వో శ్రీనివాసరావుకు ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్ పరిధిలో తీసుకోవలసిన జాగ్రత్తలను చేకూర్చవలసిన పరిసరాల గురించి వివరించారు. మండల కేంద్రంలో రెవెన్యూ కార్యాలయం నందు బూత్ లెవల్ ఆఫీసర్స్ తో రివ్యూ నిర్వహించి కొత్త ఓటర్ల నమోదు, తొలగించవలసిన అభ్యర్థుల ప్రక్రియ వేగంగా జరగాలన్నారు. అనంతరం మండల పరిధిలో చీకుపల్లి గ్రామంలో గల భోగత జలపాతాన్ని సందర్శించి బొగత అందాలను చూసి ముగ్దులైనారు. ఈయన వెంట తహసిల్దార్ శ్రీనివాసరావు, డిప్యూటీ తహసిల్దార్ బిఆర్ చంద్ర వర్మ, ఆర్ఐ రాజు తదితరులు వెంబడించారు

# దేశ సేవలో యువత ముందుండాలి : సర్పంచ్ తప్పేట రమేష్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** దేశ సేవలో యువత ముందుండాలనీ లింగాపురం సర్పంచ్ తప్పేట రమేష్ అన్నారు లింగాపురం గ్రామానికి చెందిన యువకుడు కడిదెల రాజు ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ ఉద్యోగానికి ఎంపిక కాగా గ్రామ సర్పంచ్ తప్పేట రమేష్ ఆధ్వర్యంలో కడిదెల రాజును ఘణంగా సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచ్ తప్పేట రమేష్ మాట్లాడుతూ యువకులు దేశ సేవలో ముందు వరుసలో ఉండి సేవలు అందించాలని దేశ రక్షణలో యువకులే కీలకమని గ్రామంలోనీ యువకులు మరిన్ని ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలవాలని అన్నారు ఈ కార్యక్రమంలో యువకుని తల్లితండ్రులు కడిదెల పద్మ, కట్టయ్య, శ్రీను, గొట్టె ఐలయ్య, పల్లాటి రమేష్, రాజబోయిన కుమార్, నిమ్మనబోయిన రాజు, మూగల రాజుకుమార్, ముదిగొండ బాబు, చేలగోల రాజు, మచ్చిక శ్రీను, ఒరంగంటి రత్నాకర్, రెడ్డబోయిన ప్రమోద్, నమ్మనబోయిన యాకయ్య, రవి, సందీప్, కడిదెల కుమార్, రేణుకుంట్ల వెంకటేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# సిఎస్ఐ చర్చిలో వృద్ధులకు సన్మానం



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** మండల కేంద్రంలో గల సిఎస్ఐ చర్చిలో ఆదివారం వృద్ధులను పాస్టర్ ఫాస్ట్రేట్ సెక్రటరీ గోపు శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ బండారి బిక్షపతి వృద్ధులను సన్మానించారు. అనంతరం సహోదరు పాస్టర్ మాట్లాడుతూ మన ఇంట్లో ఉంటున్న వృద్ధులను గౌరవించాలన్నారు. యోగక్షేమాలు చూడాలన్నారు. వృద్ధుల పట్ల మనం ఏ విధంగా అయితే నడుచుకుంటామో అది చూసి మన పిల్లలు నేర్చుకునే అవకాశం ఉందన్నారు. ఉంటున్న వృద్ధులు భారమని అనుకోకూడదని అన్నారు. మనం కూడా ఒక రోజున వృద్ధులుగా ఉండవలసిన వారమని భక్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వప్న కన్నం భాస్కర్, రమేష్, హనూక్, రంజిత్, రవి, శోభన్, అనిల్, మర్రి నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

## 50 మంది పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేసిన మండల సమ్మయ్య



**ఎన్జీఓస్ కాలనీ, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** రాఘవేంద్ర నగర్ రోడ్ నెంబర్ 2 లో శ్రీ గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 50 మంది పిల్లలకు పుస్తకాలు ప్రెసిడెంట్ మండల సమ్మయ్య ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్ చింటూ, గణేష్ పాల్గొన్నారు.

## టిఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి



**నర్మెట్ట, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** టిఆర్ఎస్ తోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోని ఆదర్శంగా నిలిచారని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పిటిసి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బొమ్మకూర్ గ్రామంలో ఆదివారం నియోజకవర్గ అభివృద్ధి నిధులు 10 లక్షలతో సీసీ రోడ్డునుసర్పంచ్ శంకర్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంకెన ఆగి రెడ్డి సీనియర్ నాయకులు రాహుల్, నరేందర్, మోతిలాల్, సుధాకర్, సురేష్, మధు, వెంకట్, వెంకటేశం, రాజారాం, పెంటయ్య, సందీప్, సచిన్, మల్లేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు 1 క్వింటాలు బియ్యం పంపిణీ



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన రామోజు సక్కుబాయి, పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన ఎండి ఆమోద ఇటీవలే మృతి చెందారు. మృతుల కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకుడు, గ్రామ క్లస్టర్ ఇంచార్జి కంది కృష్ణ చైతన్య రెడ్డి ఆదివారం మృతుల కుటుంబాలను పరామర్శించి తన వంతుగా చెరో కుటుంబానికి 50 కేజీల బియ్యం చొప్పున 1 క్వింటాలు బియ్యం అందజేశారు. ఈ పరామర్శలో జెడ్పి కో-ఆప్షన్ సభ్యులు ఎండి రఫీ, ఖాదర్‌పేట ఎంపీటీసీ దారావతు శ్రీను, కుసుమ, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యకుడు కందగట్ల సాంబయ్య, నాయకులు నరేందర్, ఎండి భాష, ఎండి అంకుస్, వల్ల భరత్ పాల్గొన్నారు.

## వెల్దండలో బేజాడి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**నర్మెట్ట, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** మండలంలోని వెల్దండ గ్రామంలో ఆధ్వర్యంలో ప్రతిష్టించిన మట్టి గణపతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనగామ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడంలో భాగంగా మట్టి గణపతిని ప్రతిష్టించడం అభినందనీయమని ఆయన తెలిపారు అదే విధంగా ప్రజలందరికీ ఆ విగ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని అన్నారు. యూత్ సభ్యులు మాట్లాడుతూ ఈ మహోన్నతమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బీరప్పకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి విగ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ధారావత్ రాజు నాయక్, జిల్లా కార్యదర్శి అనిల్, అఫ్జల్, యూత్ అధ్యక్షుడు అవినాష్, ఉపాధ్యక్షుడు ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి నవీన్, కార్యదర్శి రాజు, కోశాధికారి గణేష్, సలహాదారులు గణేష్, మోహన్, బాషా, చిరంజీవి, కిరణ్, ముకేష్, శ్రీకాంత్, వినయ్, స్వామి, రాకేష్, రాజు, పవన్, గోపాల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పిడుగుపాటుతో కుటుంబ సభ్యులకు అస్వస్థత



**వాజేడు, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** ములుగు జిల్లా వాజేడు మండలంలో మొరుమూరు గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షంలో పలుచోట్ల పిడుగులు పడ్డాయి. కాగా మురుమూరు కాలనీ గ్రామ పరిధిలో చాటి మంగమ్మ 60 సంవత్సరాలు, తాటి రవీందర్ 35 సం, తాటి స్వరూప 25, తాటి ఝాన్సీ 3 సంవత్సరాలు, అను కుటుంబ సభ్యులు పొలంలో పనిచేయు చుండగా సమీపంలో పిడుగు పడటంతో ఆ విద్యుత్ ఘాతానికి నలుగురు కుటుంబ సభ్యులు అస్వస్థతకు గురై పొలంలోనే పడిపోయారు. గ్రామస్తులు గమనించి వారిని ఆటోలో ఇంటికి చేర్చి వైద్యం కొరకు ఏటూరునాగారం ఏరియా ఆసుపత్రికి తరలించారు..

## బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శిగా రాజు

**రేగొండ, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శిగా నారాయణపురం గ్రామానికి చెందిన బోల్లారపు రాజును ఏకగ్రీవంగా నియమించినట్లు మండల అధ్యక్షులు వారణాసి అజయ్ తెలిపారు. ఆదివారం రేగొండ మండల కేంద్రంలో ఎస్సీ సెల్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించినట్లు అజయ్ తెలిపారు

## 25 న జరిగే 66 వ వార్షిక సభను విజయవంతం చేయాలి : చైర్మెన్ ముద్దసాని

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఈనెల 25 న సోమవారం నాడు ఉదయం 11 గంటలకు జరిగే 66 వ వార్షిక మహాసభను విజయవంతం చేయాలని రైతాంగానికి సంఘం చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి పిలువు నిచ్చారు..

### ఆదివాసీల స్వయంపాలన ఏర్పాటు కోసం అన్ని రాజకీయ పార్టీలు

# ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచాలి

**-ఆదివాసి సీనియర్ రాష్ట్ర నాయకులు పూనెం సాయి దొర**



**వెంకటాపురం నుగూరు, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** శ్రీకాకుళం నుండి ఆదిలాబాద్ వరకు విస్తరించి ఉన్న ఆదివాసుల భూభాగమంతా కలిపి ఆదివాసులకు ప్రత్యేక స్వయం పాలన ఏర్పాటు చేయాలని ఆదివాసి సీనియర్ రాష్ట్ర నాయకులు పూనెం సాయి దొర డిమాండ్ చేశారు. ఆదివారం నాడు వెంకటాపురం విశ్రాంతి భవనం ఆవరణంలో ఆదివాసి నాయకులు కనితి వెంకటకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాయి దొర పాల్గొని మాట్లాడుతూ శ్రీకాకుళం నుండి అదిలాబాదు వరకు విస్తరించి ఉన్న ఆదివాసి గుడేలను అంతా కలిపి ఆదివాసులకు భారత రాజ్యాంగంలో ఐదో షెడ్యూల్ ప్రకారంగా ఆదివాసులకు ప్రత్యేకంగా స్వయం పరిపాలన ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలో ఆదివాసీలకు స్వయం పాలన ఏర్పాటు చేస్తామని రాజకీయ పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచాలని రాజకీయ పార్టీలను ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అవుతే వెంటనే ఆదివాసులకు ప్రత్యేకంగా స్వయం పరిపాలన ఏర్పాటు చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివాసులకు గతంలో హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఆదివాసుల పై ఈ తెలంగాణ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతోందని ఆయన ఆరోపించారు. ఆదివాసీలను ముక్కలు చెక్కలుగా విభజించి పాలిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరా తీసుకొని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నారని, ఏజెన్సీ ప్రాంతాల నుండి రాజకీయ పార్టీలను బహిష్కరించాలని ఆదివాసులకు పిలుపునిచ్చారు. ఆదివాసులకు ప్రత్యేక స్వయం పరిపాలన ఏర్పాటుకు ఆదివాసులు అంతా ఐక్యంగా ఉద్యమించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రవి, సూర్యం, పార్థు, మోహన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# గణనాథున్ని దర్శించుకుని పూజలు నిర్వహించిన నాయిని





**హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 54 వ డివిజన్ లో శ్రీ గణేష్ యువమిత్ర మండలి, హనుమాన్ నగర్-2 వారు ఏర్పాటు చేసిన గణపతి మండపమును హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మీరు ఏ పని మొదలు పెట్టిన ఎలాంటి విఘతాలు కలగకుండా చూడాలని, మీరు ప్రతి కార్యం ఈ వినాయకుడి ఆశిస్సులతో విజయం చేకూరాలని, మీరు కోరుకున్న కోరికలన్నీ నెరవేర్చాలని, అందరు సుఖశాంతులతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కే ప్రదీప్, జిల్లా ఏఐయుఈడబ్ల్యూసి అధ్యక్షురాలు గుంటి స్వప్న, ఒబిసి డిపార్టుమెంటు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ వైస్ చైర్మన్ నల్ల సత్యనారాయణ, శ్రీ గణేష్ యువమిత్ర మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే పేదల అభివృద్ధి

**-గడప గడపకు ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నేత డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ**



**ధర్మసాగర్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజల అభివృద్ధి జరుగుతుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి( వైద్య విభాగం) డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ అన్నారు. ఆదివారం ధర్మసాగర్ మండలంలోని పలు గ్రామాల్లో గడప గడపకు ప్రచారంలో భాగంగా రైతు, చిరు వ్యాపార, పేద ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలయ్యే సోనియాగాంధీ ప్రకటించిన సంక్షేమ 6 గ్యారెంటీలను పథకాలైన 1. మహాలక్ష్మి మహిళలకు ప్రతి నెల రూ.2,500, రూ.500 కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.2. రైతు భరోసా ... ప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకు రూ.15,000, వ్యవసాయ కూలీలకు రూ.12,000, వరి పంటకు రూ.500 బోనస్. 3 గృహ జ్యోతి .... ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్. 4. ఇందిరమ్మ ఇండ్లు .... ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, రూ.5 లక్షలు, ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం. 5. యువ వికాసం విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్. 6. చేయూత రూ.4,000 నెలవారీ పింఛను, రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్య భీమా లాంటి పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని పసిగట్టిన, బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్యకు ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి రాజీ కుదిరిచ్చిందని ఆయన ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు. స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భేతి జయపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేత అమరేందర్ రెడ్డి, ధర్మసాగర్ మండల మాజీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## చెరువులో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం 42 వ డివిజన్ లోని బెస్తం చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదివారం హాజరై చెరువులో చేప పిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, పిఏసిఎస్ చైర్మెన్ కేడల పద్మజనార్ధన్, డివిజన్ అధ్యక్షులు కర్ర కుమార్ ముఖ్య నాయకులు, కుల పెద్దలు హాజరయ్యారు



## మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నన్నపునేని



**వరంగల్ మట్టెవాడ, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** గణపతి నవరాత్రి ఉత్సవాలలో బాగంగా గోపాలస్వామి గుడి సమీపంలో కాకతీయ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమానికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదివారం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆకుతోట తేజస్వి శిరీష్, ఆర్టీఏ మెంబర్ గోరంట్ల మనోహర్, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 'ఓ' సిటీలోని గణనాథున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** గణపతి నవరాత్రి ఉత్సవాలలో బాగంగా 'ఓ' సిటీ లోని క్లబ్ హౌస్ లో కొలువుదీరిన గణనాథునికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడే ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమానికి హాజరైనారు.

### ఎస్కే గౌడ్ కళా క్షేత్రంగా ఉర్సు కళా భవనానికి

# నామకరణం చేసిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్





**వరంగల్ కరీమాబాద్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** వరంగల్ ఉర్సు కరీమబాద్ లో నూతనంగా నిర్మించిన కళా భవన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓరుగల్లు కళా పరిషత్ వారు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కళలకు కాణాచి ఈ ఓరుగల్లు అని ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. కళాకారుల, ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు ఈ కళా భవనాన్ని ఎస్కే గౌడ్ కళాక్షేత్ర భవనంగా నామకరణం చేస్తున్నామన్నారు. తనకు కళాకారులంటే ఎంతో గౌరవమని తాను విద్యాభ్యాసం చేసే సమయంలో పలు నాటకాల్లో పాత్రలు పోషించానని, దూరదర్శన్ లో ప్రసారమయ్యే నాటికలో మరొకరితో కలిసి నాడు నాటకాలలో పాత్రలు పోషించడం జరిగిందన్నారు ఈ ప్రాంత బిడ్డగా కళాకారులను గౌరవించుకోవడం తన బాధ్యతని ఎమ్మెల్యే అన్నారు. 15 కోట్లతో ఉర్సు బండ్ అభివృద్ధి చేస్తున్నామని అక్కడే కల్చరల్ ఆడిటోరియం నిర్మాణం చేస్తున్నామన్నారు. ఈ కళా భవనానికి కావల్సిన తోడ్పాటును అందిస్తానని కళాకారులకు అన్ని విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల కోరిక మేరకు ఈ భవనాన్ని ఆదివారం నుండి ఎస్కే గౌడ్ కళా క్షేత్రంగా నామకరణం చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన ఓరుగల్లు కళా పరిషత్ కార్యవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మరుపల్ల రవి, డివిజన్ అధ్యక్షులు పూజారి విజయ్, ఓరుగల్లు కళా పరిషత్ అధ్యక్షులు యెర కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తిరుమలయ్య, సోల్తీ వెంకట్ లక్ష్మీ,కళా పరిషత్ సభ్యులు హాజరయ్యారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన సర్పంచ్ కమలాకర్ రెడ్డి



**నర్మెట్ట, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన మూడుకే కొమురయ్య 75 సంవత్సరాలు గుండెపోటుతో మరణించారు, కాగా గ్రామానికి చెందిన రజియా బేగం 42 సంవత్సరాలు అనారోగ్యంతో మృతి చెందారు, ఇదే గ్రామానికి చెందిన గోపగోని అనసూర్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకున్న సర్పంచ్ ఏ కమలాకర్ రెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ కొమురయ్య కుటుంబానికి 5000 రూపాయలు రజియా బేగం కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ నా యొక్క సహకారాలు అందజేస్తూ పేద కుటుంబంలో ఎవరు మరణించినా కూడా నా వంతుగా ఆర్థిక సాయం అందజేయడంతో పాటు ఉచితంగా వైకుంఠ రథం ను పంపించడం జరుగుతుంది అన్నారు. ఆయన వెంట ఎంపీటీసీ కళ్యాణం మురళి, వార్డు సభ్యులు కుమార్, అంజయ్య, మహేందర్, బాలకృష్ణ, గ్రామస్తులు నక్కల తిరుపతి, సత్తయ్య, రామకృష్ణ, పులి ఉపేందర్, అంజయ్య, అలీముద్దీన్, ఎండి రజాక్, గోపగోని శ్రీధర్, గోపగోని యాదగిరి, ఉపసర్పంచ్ గోపగోని శ్రీనివాస్, గోపగోని రవి తదితరులు ఉన్నారు

## అభివృద్ధి పనులను పరిశీలించిన అరూరి



**వర్ధన్నపేట, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** వర్ధన్నపేట మున్సిపాలిటీ లో జరుగుతున్న అభివృద్ధి పనులను బిఅర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో జరుగుతున్న పనులు త్వరతగతిన పూర్తి చేయాలని త్వరలో ఐటి శాఖ మంత్రివర్యులు కేటీఆర్ పర్యటన నేపథ్యంలో పనులు వీలైనంత త్వరగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్దంగా ఉంచాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతే ప్రధాన లక్ష్యం




**నర్మెట్ట, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** స్వచ్ఛతాహి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం మహిళా సంఘాల ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం మట్టి సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ డిఆర్డిఓ నూరుద్దీన్ మాట్లాడుతూ పచ్చదనం, పరిశుభ్రతే ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మాదాటి రవి, ఎంపీఓ అరవింద చౌదరి, సీసీ లు కవిత యాదగిరి, కుమార్, కనకరాజు, వార్డు సభ్యులు బాలకృష్ణ, మహేందర్ కుమార్, ధనలక్ష్మి, విఓ అధ్యక్షురాలు ఏ గీతారెడ్డి కార్యదర్శి నర్మెట పంచాయతీ కార్యదర్శి ఆగపేట కార్యదర్శి గిరి విఓఏ లు రజిత కల్పన మహిళలు పాల్గొన్నారు

# ప్రపంచ ఫార్మసిస్ట్స్ దినోత్సవం" 25, సెప్టెంబర్, 2023 సందర్భంగా

**-ఫార్మసీ చట్టాలు అమలు చేసి ఫార్మసిస్ట్ ల సమస్యలు పరిష్కరించాలి**

**-బత్తిని సుదర్శన్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ**

**-గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్, హైదరాబాద్.**



పై విషయాను సారముగా ముఖ్యమంత్రి, బంగారు తెలంగాణ, ఆరోగ్య తెలంగాణ ప్రధాత, మీరూ తెలంగాణ రాష్ట్రంలో మన హెల్త్ మినిస్టర్ ద్వారా వైద్య ఆరోగ్య శాఖలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయుచున్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి అన్ని జిల్లాల్లో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తూ, సూపర్ స్పెషాలిటీ స్థాయిలో వైద్య సేవలు అందించడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. చాలా సంతోషం. అలాగే ముఖ్యమంత్రి కలలుగన్న ఆరోగ్య తెలంగాణ లక్ష్యం నెరవేరాలంటే పార్లమెంట్ లో ఆమోదించిన ఫార్మసీ చట్టాలను అమలు చేసి మన రాష్ట్రంలోని ఫార్మసిస్టుల సేవలను కూడా సరిఅయిన రీతిలో వినియోగించుకున్నట్లయితే ప్రజలకు నాన్యమయిన వైద్య సేవలు అందుతాయి. ప్రపంచ మానవాళి మనుగడ కొనసాగాలంటే ఫార్మసీ నిపుణుల ఆవశ్యకత అత్యంత అవసరం. ఈ భూమండలంలో మనిషి జీవిత కాలంలో ఏదో ఒక టైం లో రోగాలభారిన పడడం జరుగుతుందనేది నిజం మనిషి రోగాల బారిన పడినప్పుడు అట్టి రోగాలు నయం కావడానికి ఔషధాలు అత్యంత కీలకం, అట్టి ఔషధాలను తయారు చేసే నిపుణుడే ఫార్మసిస్ట్.

కరోనా మహమ్మారి భారిన పడి ప్రపంచంలోని కోట్లాదిమంది ప్రజలు విలవిల్లాడుచూ తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని లక్షలాది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న సందర్భంగా ఫార్మసిస్ట్ లు వ్యాక్సిన్స్ తయారు చేయడం ఆ వాక్సిన్స్ కోవిడ్ భారిన పడిన కోట్లాది ప్రజల ప్రాణాలు నిలబెట్టిన వారు ఫార్మసిస్ట్ లే.

ఫార్మసిస్టులు ప్రాణ రక్షకులు. పేషెంట్లకు సరి అయిన మోతాదులో ట్రీట్మెంట్ ఎలా ఇవ్వాలో తెలిసినటువంటి వైద్య ప్రయోక్త. ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా 1948 సంవత్సరంలో పార్లమెంటులో చట్టం చేయబడింది. ఫార్మసిస్టుల పర్యవేక్షణలో మాత్రమే మందులు పంపిణీ చేయాలని, కానీ ఫార్మసిస్టులకు మనదేశంలో సరైన గుర్తింపు ఇవ్వక పోవడం వల్ల వారి సేవలు వినియోగించుకోకపోవడం వల్ల పేద ప్రజలకు సరైన వైద్యం అందకపోవడం వల్ల యేటా లక్షలాది ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ఆరోగ్యం పది కాలాలపాటు పదిలంగా ఉండాలంటే ఫార్మసిస్టుల పాత్ర అత్యంత కీలకం. ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకు పెరిగిపోతున్న కొత్త కొత్త రోగాలకు దానికి తగ్గట్లుగా వైరస్లను దృష్టిలో ఉంచుకొని కొత్త ఔషాదాలు తయారు చేయడం, రోగ నివారణ మార్గాలను కనుగొనడంలో ఫార్మసిస్టుల పాత్ర చాలా కీలకమైనది. ప్రపంచ దేశాలకు ఏమాత్రం తీసుపో కుండా నూతన ఔషధాలు ఆవిష్కరణలో మన ఫార్మసిస్టుల పాత్ర చాలా కీలకమైన ది. ఔషధాల తయారీ, వాటి నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించుట, తగిన సాంకేతిక పరిజ్ఞానంతో ఔషధాలను నిలువ చేయుట, వ్యాధిగ్రస్తులకు మందుల వినియోగం విధానం పట్ల తగిన సూచనలు సలహాలు ఇవ్వడం, వాటి దుష్ఫలితాల పట్ల అవగాహన కల్పించడం లో ఫార్మసిస్టుల పాత్ర వెల కట్టలేనిది. ఫార్మసిస్ట్ రోగికి డాక్టరు కు మధ్య వారధి లాంటి వాడు. వ్యాధిని గుర్తించి తగిన మందులు సూచించేవాడు వైద్యుడు అయితే ఔషధ ఎంపిక, మోతాదు, వినియోగ విధానం సమస్తం అవగాహన కల్పించేది ఫార్మసిస్ట్ మాత్రమే. ఆరోగ్య కేంద్రాలలో అత్యవసర పరిస్థితులలో డాక్టర్ లేనప్పుడు పేషెంట్ కు ట్రీట్మెంట్ చేసేది ఫార్మసిస్ట్ నే అని శంకర్రావు చోహాన్ పార్లమెంట్ సబ్ కమిటీ సూచించినది.

కేంద్ర ఆరోగ్య శాఖ జాతీయ ఆరోగ్య విధానం 2017 లో ఫార్మసిస్టుల విశిష్టతను గుర్తించింది. ఆజిత్ ప్రసాద్ జైన్ అధ్యక్షతన ఏర్పాటైన స్టడీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ కమిటీ చిన్నపాటి వైద్యశాలలో కూడా ముగ్గురు ఫార్మసిస్టులు ఉండాలని 1966 సం. లోనే సిఫారసు చేసింది.

అభివృద్ధి చెందిన దేశాలైన జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, బ్రిటన్, యూరోపియన్ దేశాల్లో, సౌదీ అరేబియా దేశంలో కుడా ఫార్మసిస్టులకు పెద్దపీట వేస్తున్నారు. ఆయా దేశాల వైద్యులు పరీక్షల అనంతరం వ్యాధిని గుర్తించి ఆ వ్యాధికి పలానా మందు అని నిర్ధారణ చేస్తాడు. ఆ వ్యాధికి ఏ ఔషధం సరిపోతుందో అది ఏఏ సమయాలలో ఎంత మోతాదులో ఏ విధంగా వినియోగించాలో రోగికి ఫార్మసిస్టు మాత్రమే సూచిస్తాడు. కొన్ని యూరప్ దేశాల్లో రోగి వ్యాధిని గుర్తించి ఔషధాన్ని సిఫారసు చేసే అధికారం ఫార్మసిస్టుకే ఉన్నది. కానీ మనదేశంలో ఫార్మసిస్టుల సేవలు సరిఅయిన రీతిలో ప్రభుత్వాలు వినియోగించుకోవడం లేదు. ఔషధం లేకుండా చికిత్స లేదు. ఔషధ సృష్టికర్తలు ఫార్మసిస్టులు అన్న నిజాన్ని ప్రపంచం గుర్తించాలి. మానవాళి మనుగడకు ఫార్మసిస్టుల పాత్ర అత్యంత కీలకము. ఈ విషయాలు ప్రభుత్వానికి గుర్తు చేయడానికి ''ఇంటర్నేషనల్ ఫార్మసూటికల్ ఫెడరేషన్" ప్రతి సంవత్సరం కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ఈ సంహాత్సరం 25, సెప్టెంబర్, 2023 రోజు తీమ్ : "ఫార్మసిస్ట్ స్ట్రెంతేనింగ్ హెల్త్ సిస్టమ్స్". (ఫార్మసిస్ట్ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడం) తో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

ప్రపంచానికి ఆరోగ్యాన్ని ప్రసాదించేది ఫార్మసిస్ట్. మన దేశంలో ఫార్మసిస్టులను ప్రభుత్వాలు గుర్తించడం లేదు. మన తెలంగాణ రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఫార్మసిస్టులకు సరిఅయిన గుర్తింపు ఇవ్వకపోవడం, అతి తక్కువ వేతనాలు ఇచ్చి ఫార్మసిస్టులతో పనిచేయించు కోవడం, ఫార్మసిస్టులకు వారి సర్వీసులో మినిమం ప్రమోషన్లు లేకపోవడం,1985 సంలో జనాభా ప్రాతిపదికన ఫార్మసిస్టుల నియామకం జరిపినారు. అప్పటి నుండి ఇప్పటి వరకూ విపరీతమైన జనాభా పెరిగిన కూడా 38 సం.ల క్రితం ఉన్న మాదిరిగానే ఇప్పుడూ ఒక్క ఫార్మసిస్ట్ చేతనే పని చేయించుకుంటున్నారు. ఫార్మసిస్టులు విపరీతమైన పని ఒత్తిడితో విధులు నిర్వహిస్తున్నారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్రము రాష్ట్ర ఐటి, పురపాలక శాఖా మంత్రి, హెల్త్ మినిస్టర్ తెలంగాణ లో ఫార్మసీ రంఘాన్ని ఫార్మా హాబ్ గా మారుస్తూ మన తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళుృచున్నారు చాలా సంతోషం, అలాగే మన రాష్ట్రం లోని ప్రభుత్వ ఫార్మసిస్ట్ ను కూడ గుర్తించి ఫార్మసీ చట్టాలను అమలు చేసి ఫార్మసిస్ట్ ల సేవలను సరియైన రీతిలో వినియోగించుకున్నట్లయితే ప్రజలకు వైద్య సేవలు సక్రమంగా అందుతాయి. కాబట్టి ఇప్పటికైనా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం (25, సెప్టెంబర్, 2023) రోజును పురస్కరించుకొని మాకూ న్యాయం చేయాలని ఈ క్రింద పేర్కొన బడిన సమస్యలు తెలియజేశారు.

ఫార్మసిస్ట్ ల ప్రధాన సమస్యలు ::

1. ఫార్మసిస్టులకు ఇతర రాష్ట్రాల్లో ఫార్మసీ ఆఫీసర్లు గా అధికారికంగా ప్రభుత్వాలు గుర్తించినవి. తేది 19.09.2023 రోజున ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఏయిమ్స్) న్యూ ఢిల్లీ వారు కుడా ఫార్మసిస్ట్ లను ఫార్మసీ ఆఫీసర్ గా గుర్తిస్తూ ఉత్తర్వులు ఇచ్చినారు, హర్యానా, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, పంజాబ్, సహా ఇతర చాలా రాష్ట్రాల్లో ఫార్మసిస్ట్ లను ఫార్మసీ ఆఫీసర్లు గా మారుస్తూ అధికారిక ఉత్తర్వులు ఇచ్చినారు.

మన రాష్ట్రంలో కూడా ఫార్మసిస్టులను ఫార్మసీ ఆఫీసర్లు గా గుర్తిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలి.

2. ఫార్మసిస్ట్ లకు ఇతర రాష్ట్రాల్లో ఇస్తున్న మాదిరిగా, మన రాష్ట్రం లో కుడా ఇతర క్యాడర్స్ కు ఇస్తున్న మాదిరిగా ప్రతీ ఫార్మసిస్ట్ కు అతడి సర్వీస్ లో కనీసం 4 ప్రమోషన్ లు ఇవ్వాలి.

3. ఫార్మసీ చట్టం ప్రకారం ప్రతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఫార్మసీ స్టోర్స్ లో ఒక ఫార్మసీ సూపర్ వైజర్, ఒక గ్రేడ్ 1 ఫార్మసిస్ట్, ఇద్దరు గ్రేడ్ 2. ఫార్మసిస్ట్ పోస్ట్స్ ఇవ్వాలి.

4. ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (24ఐ7) ఒక గ్రేడ్ 1. రెండు గ్రేడ్ 2. ఫార్మసిస్ట్ పోస్టులు ఇవ్వాలి. అలాగే మిగతా పిహెచ్సి లలో ఒక గ్రేడ్ 1, ఒక గ్రేడ్ 2 పోస్ట్స్ ఇవ్వాలి. (ఇతర క్యాడర్స్ కు ఇస్తున్న మాదిరిగా ).

5. ఫార్మసీ చట్టం ప్రకారం ప్రతీ జిల్లా వాక్సిన్ స్టోర్స్ లో ఫార్మసీ సూపర్ వైజర్ మరియు గ్రేడ్ 1, గ్రేడ్ 2. అలాగే డైరెక్టర్ ఆఫ్ హెల్త్, హైదరాబాద్ లో ని స్టేట్ వాక్సిన్ స్టోర్స్ లో కుడా ఫార్మసీ సూపర్ వైజర్, గ్రేడ్ 1. గ్రేడ్ 2. పోస్టులు ఇవ్వాలి.

6. ఫార్మసీ చట్టము 1948, సెక్షన్ 42, డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ ఆక్ట్ 1940 కి వ్యతిరేకం గా నడుప బడుచున్న రాష్ట్రం లోని అన్నీ పల్లె ధవాఖాన, అన్నీ భస్తీ దవాఖానాల్లో ఫార్మసిస్ట్ పోస్టులు మంజూరు చేయాలి.

7. ఫార్మసిస్టులు పారామెడికల్ పరిధిలోకి రారు. ఫార్మసిస్టులో బ్రాంచ్ వన్ మెడికల్ పరిధిలోకి వస్తారు.

8. ఇన్ సర్వీస్ ఫార్మసిస్టులకు డ్రగ్ ఇన్స్పెక్టర్, డ్రగ్స్ అనలిస్టు, డైటీషియన్ పోస్టులలో 30 శాతం కోటా కేటాయించాలి.

9. రాష్ట్రం లోని రెగ్యులర్ ఫార్మసిస్ట్ లు, నేషనల్ హెల్త్ మిషన్, ఆర్బిఎస్కె, యుపిహెచ్సి, ఆయుష్, 104, ఏఆర్టి, డిఎంఫ్‌టి అన్నీ స్కిమ్స్ ల ద్వారా, అన్నీ ఏజెన్సీ ల ద్వారా పని చేస్తున్న ఫార్మసిస్టులందరికీ కూడా వైద్యులతో సమాన వేతనాలు ఇవ్వాలి.

10. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి ఫార్మసిస్టు అందరినీ రెగ్యులర్ చేయాలి.

పైన పేర్కొనబడిన సమస్యలు అన్నింటిని బంగారు తెలంగాణ ప్రదాత, ఆరోగ్య తెలంగాణ లక్ష్యం నెరవేర్చుట కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న మన ముఖ్యమంత్రి సహృదయంతో అర్ధం చేసుకుని, సానుకూలంగా పరిశీలించి మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాము. దీని ప్రతులు టి హరీష్ రావు, వైద్య, ఆరోగ్య శాఖా మాత్యులు, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ కి పంపించ నైనది. దీని ప్రతిని కె తారక రామారావు, ఐటి పురపాలక శాఖా మంత్రి వర్యులు, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ కి పంపించనైనది.

## రేపు పోలీస్ గ్రీవెన్స్ రద్దు

**వరంగల్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** నేడు (25-09-2023) సోమవారం నాడు వరంగల్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో జరగాల్సిన పోలీస్ గ్రీవెన్స్ ను అనివార్య కారణాలతో రద్దు చేస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ప్రకటించారు. కావున ఫిర్యాదుదారులు ఎవరు తమ ఫిర్యాదులను అందజేసేందుకు పోలీస్ కమిషనరేట్ కార్యాలయంకు రావద్దని పోలీస్ కమిషనర్ ప్రకటనలో తెలియజేశారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే నన్నపునేని



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జెపిఎన్ రోడ్ లోని సత్య హాస్పిటల్ సమీపంలో విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాధుని వద్ద ఎమ్మెల్యే నరేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించి వారు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విఘ్నేశ్వర యూత్ వారికి చందా అందించారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ ఆకు తోట రామతేజస్వి శిరీష్, యూత్ నాయకులు హాజరయ్యారు. మట్టెవాడ బొమ్మలగుడి లో పద్మశ్రీ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరైనారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ ఆకుతోట తేజస్వి శిరీష్, ఆర్టీఏ మెంబర్ గోరంట్ల మనోహర్, ముఖ్య నాయకులు, యూత్ సభ్యులు హాజరయ్యారు. 24 వ డివిజన్ మట్టేవాడ పతాక్ వీధిలో రుద్రాంష్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాధుని వద్ద ఎమ్మెల్యే నరేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. హాజరైన కార్పొరేటర్ ఆకుతోట రామతేజస్వి శిరీష్, ఆర్టీఏ మెంబర్ గోరంట్ల మనోహర్, ముఖ్య నాయకులు హాజరయ్యారు. 24 వ డివిజన్ మట్టెవాడ పతాక్ వీధిలో శ్రీ గజాణణ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాధుని ఎమ్మెల్యే నరేందర్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ ఆకుతోట రామతేజస్వి శిరీష్, ఆర్టీఏ మెంబర్ గోరంట్ల మనోహర్, ముఖ్య నాయకులు ఉన్నారు

## పరిశుభ్రతే ప్రధాన లక్ష్యం

**-అడిషనల్ డిఆర్‌డిఓ నూరుద్దీన్**



**నర్మెట్ట, సెప్టెంబర్ 24, మనం న్యూస్ :** స్వచ్ఛతాహి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం మహిళా సంఘాల ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం మట్టి సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ డిఆర్‌డిఓ నూరుద్దీన్ మాట్లాడుతూ పచ్చదనం, పరిశుభ్రతే ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మాదాటి రవి, ఎంపీఓ అరవింద చౌదరి, సీసీ లు కవిత యాదగిరి, కుమార్, కనకరాజు, వార్డు సభ్యులు బాలకృష్ణ, మహేందర్ కుమార్, ధనలక్ష్మి, విఓ అధ్యక్షురాలు ఏ గీతారెడ్డి కార్యదర్శి నర్మెట పంచాయతీ కార్యదర్శి ఆగపేట కార్యదర్శి గిరి విఓఏ లు రజిత కల్పన మహిళలు పాల్గొన్నారు